
NCC


ITANYA
35
PARKING
TWO WHEELER









ANNUAL TRAINING CAMP-2026


NATIONAL CADET CORPS






7(T) GIRLS BN NCC : ATC-IX (25 MAY To 03 JUNE 2026)
LAYOUT OF CHAITANYA DEEMED UNIVERSITY
MESS BLOCK
N
E
S
W
SW's LIVING AREA
ANO's ROOM
SW's
LAB
SW's LIVING
NOT OCCUPIED
JW's LIVING
KOTE
GENERAL STORE
RATION STORE
WASHING AREA
COOK HOUSE
DINING HALL
ANO's/CTO's LIVING AREA
GROUND
JW's LIVING AREA
SW's LIVING AREA
F-BLOCK HOSTEL
NURSING
LEGEND
- OFFICE
- STORE
- SW
- JW
- TOILETS
- DINING
- NOT OCCUPIED
- WATER POINT
- SERVING POINTS
- SEMINAR HALL
- JW CLASS
MAIN BLOCK
JW CLASSES
GROUND FLOOR
STAFF MESS
STAGE
MI ROOM
ENTRANCE
SEMINAR HALL
CAMP OFFICE
NOT OCCUPIED
QUARTER GUARD
ASSEMBLY POINT
LEFT WING
RIGHT WING


HYDERABAD


7 (T) GIRLS BN NCC




HYDERABAD
ATC -IX
MAY TO 3 JUNE 2026
CHAITANYA
With Best Compliments From :



TGTEL/25/A2372

నవజ్యోతి

తెలుగు దినపత్రిక

# విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాల పెంపునకు ఎన్‌సీసీ దోహదం

## మాజీ మంత్రి ఏనుగాల పెద్ది రెడ్డి.

**ఉమ్మడి రంగారెడ్డి, జూన్ 04, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

రాష్ట్ర యువతలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పర్యాటక, పంచదార, కార్మిక మరియు ఉపాధి శాఖల మంత్రి ఏనుగాల పెద్ది రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్‌లో ఉన్న చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఎన్‌సీసీ 7 (టి) గర్ల్స్ బెటాలియన్ వార్షిక శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. మే 25 నుండి జూన్ 3 వరకు పది రోజుల పాటు కొనసాగిన ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థినులు పాల్గొని సమగ్ర శిక్షణ పొందారు. కల్నల్ సి.ఎస్. రావు, మేజర్ రేవతి ప్రభాకరన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో పరేడ్ శిక్షణ, ఆయుధాల నిర్వహణపై అవగాహన, వ్యక్తిత్వ వికాసం, విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స, జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా



విద్యార్థినుల్లో దేశసేవా దృక్పథం, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా అధికారులు కృషి చేశారు. శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఏనుగాల పెద్ది రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థి దశలో ఎన్‌సీసీ ద్వారా పొందిన శిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుంది. క్రమశిక్షణ, సమయపాలన, దేశసేవా భావన వంటి విలువలు యువతను ఉన్నత వ్యక్తిత్వంతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దుతాయి. దేశ భవిష్యత్తును నిర్మించే యువతలో జాతీయత భావనను పెంపొందించడంలో ఎన్‌సీసీ పాత్ర అమోఘం" అని అన్నారు. అనంతరం విశ్వవిద్యాలయం డైరెక్టర్ & చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి.హెచ్. సాత్విక రెడ్డి మాట్లాడుతూ, 'దేశ రక్షణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు విశేష సేవలు అందిస్తున్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ సామర్థ్యం, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకున్న యువతే భవిష్యత్ భారతదేశానికి బలమైన అస్త్రం. విద్యార్థుల సమగ్ర వికాసం కోసం విద్యాసంస్థలు ఎన్‌సీసీ వంటి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలి" అని అన్నారు. శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన క్యాడెట్లను ఈ సందర్భంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన ఆకట్టుకునే పరేడ్ ప్రదర్శనలు, దేశభక్తిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఏ. రాజు, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ సి.హెచ్. ప్రత్యూష రెడ్డి, కో-ఆర్డినేటర్ (ఇంటర్నేషనల్ అడ్మిషన్స్) డాక్టర్ డి. రామకృష్ణ రెడ్డి, కల్నల్ సి.ఎస్. రావు, మేజర్ రేవతి ప్రభాకరన్, ఇతర ఎన్‌సీసీ అధికారులు, శిక్షకులు, క్యాడెట్లు, అధ్యాపకులు, విద్యార్థినులు, అలాగే అసిస్టెంట్ రిజిస్ట్రార్ & పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి పాల్గొన్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాల వికాసానికి ఎన్‌సీసీ శిబిరాలు వేదికలుగా నిలుస్తూ, భావి భారత నిర్మాణానికి బాటలు వేస్తున్నాయని ఈ కార్యక్రమం మరోసారి చాటి చెప్పింది.


HAPPY TELANGANA FORMATION DAY
JAI TELANGANA

టుడేస్ న్యూస్

# చైతన్య యూనివర్సిటీలో ఎన్ సీసీ ముగింపు కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఏనుగాల పెద్దిరెడ్డి



**మొయినాబాద్, జూన్ 04, (టుడేస్ న్యూస్):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్‌లో మున్సిపల్ పరిధిలోని చైతన్య డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ఎన్‌సీసీ 7 (టి) గర్ల్స్ బెటాలియన్ వార్షిక శిక్షణా శిబిరం బుధవారం ఘనంగా ముగిసింది. మే 25 నుంచి జూన్ 3 వరకు పది రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థినులు పాల్గొని క్రమశిక్షణ, నాయకత్వం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత తదితర అంశాలపై సమగ్ర శిక్షణ పొందారు. కల్నల్ సి.ఎస్. రావు, మేజర్ రేవతి ప్రభాకరన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో పరేడ్ శిక్షణ, ఆయుధాల నిర్వహణపై అవగాహన, వ్యక్తిత్వ వికాసం, విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స, జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. శిబిరం ద్వారా విద్యార్థినుల్లో దేశభక్తి భావన, సేవా దృక్పథం, నాయకత్వ సామర్థ్యాలు పెంపొందించేలా అధికారులు కృషి చేశారు. శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పర్యాటక, పంచదార, కార్మిక మరియు ఉపాధి శాఖల మంత్రి శ్రీ ఏనుగాల పెద్ది రెడ్డి గారు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్మించే యువతలో క్రమశిక్షణ, దేశసేవా భావన, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విద్యార్థి దశలో ఎన్‌సీసీ ద్వారా పొందిన శిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఎన్‌సీసీ శిక్షణ బలమైన పునాది వేస్తుందని ఆయన అన్నారు. అనంతరం డైరెక్టర్ ౘ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి హెచ్ . సాత్విక రెడ్డి గారు మాట్లాడుతూ "దేశ రక్షణ, సామాజిక సేవ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి రంగాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జాతీయత భావనలను అలవర్చుకోవడం ద్వారా యువత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు, యువతలో దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు.విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యాసంస్థలు ఎన్‌సీసీ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన క్యాడెట్లను అభినందించి, వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్ ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం గారు , రిజిస్ట్రార్ ఆచార్య ఎం . రవీందర్ గారు , డీన్ అడ్మిస్ట్రేషన్ ఆచార్య ఏ . రాజు గారు , డీన్ అడ్మిషన్స్ డాక్టర్ సిహెచ్ . ప్రత్యూష రెడ్డి గారు , కో - ఆర్డినేటర్ ( ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ ) డాక్టర్ డి . రామకృష్ణ రెడ్డి గారు , కల్నల్ సి.ఎస్. రావు, మేజర్ రేవతి ప్రభాకరన్, , ఇతర ఎన్‌సీసీ అధికారులు, శిక్షకులు, క్యాడెట్లు, అధ్యాపకులు మరియు విద్యార్థినులు మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ౘ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి గారు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ

# విద్యార్థుల్లో దేశభక్తి, నాయకత్వ లక్షణాల పెంపునకు

# ఎన్‌సీసీ దోహదం

## మాజీ మంత్రి ఏనుగాల పెద్దిరెడ్డి



**మన తెలంగాణ/మొయినాబాద్:** విద్యార్థుల్లో దేశభక్తి నాయకత్వ లక్షణాల పెంపునకు ఎన్ సీసీ ఎంతో దోహదమని మాజీ మంత్రి ఏనుగాల పెద్దిరెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ లోగల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్‌సీసీ 7 (టీ) బాలికల బెటాలియన్ వార్షిక శిక్షణా శిబిరం ఘనంగా ముగిసింది. మే 25 నుంచి జూన్ 3 వరకు పది రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థినులు పాల్గొని క్రమశిక్షణ, నాయకత్వం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత తదితర అంశాలపై సమగ్ర శిక్షణ పొందారు. కల్నల్ సీఎస్.రావు, మేజర్ రేవతి ప్రభాకరన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో పరేడ్ శిక్షణ, ఆయుధాల నిర్వహణపై అవగాహన, వ్యక్తిత్వ వికాసం, విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స, జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. శిబిరం ద్వారా విద్యార్థినుల్లో దేశభక్తి భావన, సేవా దృక్పథం, నాయకత్వ సామర్థ్యాలు పెంపొందించేలా అధికారులు కృషి చేశారు. శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పర్యాటక, పంచదార, కార్మిక మరియు ఉపాధి శాఖల మంత్రి ఏనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తును నిర్మించే యువతలో క్రమశిక్షణ, దేశ సేవా భావన, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విద్యార్థి దశలో ఎన్‌సీసీ ద్వారా పొందిన శిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఎన్‌సీసీ శిక్షణ బలమైన పునాది వేస్తుందని ఆయన అన్నారు. అనంతరం డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్.సాత్విక రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ, సామాజిక సేవ, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి రంగాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జాతీయత భావనలను అలవర్చుకోవడం ద్వారా యువత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. యువతలో దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యాసంస్థలు ఎన్‌సీసీ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన క్యాడెట్లను అభినందించి. వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్ ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ.శంకర్ లింగం, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.రవీందర్, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఏ.రాజు, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ సీహెచ్.ప్రత్యూష రెడ్డి, కోఆర్డినేటర్ ( ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ ) డాక్టర్ డీ.రామకృష్ణ రెడ్డి, కల్నల్ సీఎస్.రావు, మేజర్ రేవతి ప్రభాకరన్,ఎన్‌సీసీ అధికారులు, శిక్షకులు, అధ్యాపకులు, విద్యార్థినులు మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# NCC Girls Battalion Annual Training Camp Concludes at Chaitanya University

DECCAN NEWS SERVICE
MOINABAD









The Annual Training Camp of NCC 7 (T) Girls Battalion concluded on Tuesday at Chaitanya (Deemed-to-be) University campus at Himayatnagar in Moinabad mandal, Ranga Reddy district.

The ten-day camp was conducted from May 25 to June 3 with participation of girl students from schools and junior colleges across Telangana. The camp focused on discipline, leadership, physical fitness and social responsibility.

The training programme was organised under the supervision of Colonel C.S. Rao and Major Revathi Prabhakaran. The sessions included parade drill, arms handling awareness, personality development, disaster management, first aid, national integration, environmental protection and community service activities.

Former Andhra Pradesh Minister for Tourism, Sugar, Labour and Employment Enugala Peddi Reddy attended the valedictory function as chief guest. He said NCC helps in developing discipline, self-confidence and sense of national service among students. He added that NCC training during student life helps in building responsible citizens.

Dr. Ch. Sathvika Reddy, Director and Chief Administrative Officer of the university, said NCC cadets have contributed in the areas of national defence, social service and disaster relief. She said students who combine academics with discipline and leadership skills will do well in their careers.The university said it will continue to support programmes that promote discipline and service orientation among students.

Certificates of appreciation were distributed to cadets for their performance during the camp. Cultural programmes and parade were also held at the closing ceremony.

The programme was attended by Vice-Chancellor Prof. G. Shankar Lingam, Registrar Prof. M. Ravinder, Dean of Administration Prof. A. Raju, Dean of Admissions Dr. Ch. Prathyusha Reddy, Coordinator (International Admissions) Dr. D. Ramakrishna Reddy, Colonel C.S. Rao, Major Revathi Prabhakaran, NCC officers, trainers, cadets, faculty members and students.